


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 453 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 22 జూన్ 2025 | వెల : 4/-




# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

- విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు
- యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ: ప్రధాని నరేంద్రమోదీ
- యోగాంధ్ర ఒక చరిత్ర : సీఎం చంద్రబాబు
- యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవం: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం**


విశాఖలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ రికార్డును సాధించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై యోగసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ప్రపంచ దేశాలను కలిపింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది - మిగతా3లో



## సిరిసిల్ల అడ్డగా ఫోన్ ట్యాపింగ్..

- ప్రభాకర్ రావు కారణంగా ఫ్యామిలీలు నాశనం
- జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి
- ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు
- 'అందరికంటే ఎక్కువ ఫోన్ ట్యాపింగ్‌పై ఆరోపణలు చేసింది నేనే
- హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది.
- కేంద్ర మంత్రి బండి సంజయ్

# ఆ సమాచారాన్ని 30 లోపు ఇస్తాం



- కాళేశ్వరం కమిషన్ లేఖకు సీఎంవో రిప్లై
- ఇప్పటికే ఇరిగేషన్ శాఖకు కాళేశ్వరం కమిషన్ లేఖ రాసిన సంగతి తెలిసిందే.
- 30వ తేదీలోపు ఆయా శాఖలు కమిషన్ అడిగిన సమాచారం ఇస్తాయి

**హైదరాబాద్**

సీఎంవోకు కాళేశ్వరం కమిషన్ లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ అంశాలు కావాలని కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికే ఇరిగేషన్ శాఖకు కాళేశ్వరం కమిషన్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ లేఖకు సీఎంవో రిప్లై ఇచ్చింది. 30వ తేదీ లోపు ఆయా శాఖలు కమిషన్ అడిగిన సమాచారం ఇస్తాయని సీఎంవో తెలిపింది. కమిషన్ అడిగిన సమాచారాన్ని ఆయా ఇరిగేషన్ అండ్ ఫైనాన్స్ శాఖకు సీఎంవో పంపించగా.. ఎల్లుండి కేబినెట్‌లో కాళేశ్వరం కమిషన్ లేఖపై సర్కార్ చర్చించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు బరాజ్‌ల నిర్మాణంపై విచారణలో భాగంగా జస్టిస్ ఘోష్ కమిషన్ చేపట్టిన క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న కుంగిపోగా.. అన్నారం, - మిగతా3లో



## పాక్ గొంతు ఎండాల్సిందే

- పాక్‌కు వెళ్లాల్సిన నీళ్లను రాజస్థాన్‌కు మళ్లిస్తాం
- "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం
- కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం.
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

- భారత్‌లో ఏ ఉగ్రదాడి జరిగినా పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం'
- అన్ని సమస్యలపై భారత్‌తో చర్చకు సిద్ధమే
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

### భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా
## 8.58లక్షల దరఖాస్తులు

- భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నాం
- దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్**

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా ఇవాళ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో - మిగతా3లో



## ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

- కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోంది
- భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోంది
- ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ

### 2028లో రప్పా రప్పా..
## 3.0 లోడింగ్

- ట్రెండింగ్‌లో హరీష్ రావు ఫొటో
- పటాన్ చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిన్నారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా
- ధర్నాలో ప్రత్యేక ఆకర్షణగా ప్లకార్డులు
- 'కేటీఆర్‌పై కేసు పెట్టడం.. కేసీఆర్‌ను కమిషన్ ముందుకు పిలవడం తప్ప రేవంత్ ఏం చేశాడు.





## ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

- రాహుల్ గాంధీ డిమాండ్‌ను తిరస్కరించిన ఈసీ
- సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు
- ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే

# విమానం నుంచి 'మేడే కాల్'.. తప్పిన పెను ప్రమాదం

ఇండిగో విమానం నుంచి 'మేడే కాల్'తో ఒక్కసారిగా కలకలం రేగింది. గువహటి నుంచి చెన్నైకి వెళుతున్న విమానంలో ఈ ఘటన చోటు చేసుకోగా.. పెను ప్రమాదమే తప్పడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అయితే, ఈ ఘటన మూడు రోజుల క్రితమే జరగ్గా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. గువహటి నుంచి చెన్నైకి ప్రయాణికులతో గురువారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరిన ఇండిగో విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అందులో ఇంధనం చాలా తక్కువగా ఉందని పైలట్ గమనించారు. దీంతో? వెంటనే అప్రమత్తమైన పైలట్ ఏటీసీ(ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్)కి 'మేడే' సందేశం పంపారు. దీంతో బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వైద్య, అగ్నిమాపక సేవలతో సహా అత్యవసర సేవల బృందాలను మోహరించారు. రాత్రి 8:20 గంటలకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. 168 మంది ప్రయాణికులు విమానంలో ఉండగా.. తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

**మేడే కాల్ అంటే..**

ఎవరైనా పైలట్ నుంచి ఏటీసీకి మేడే కాల్ వచ్చిందంటే ఆ విమానం కూలిపోయే ప్రమాదంలో ఉందని అర్థం. వెంటనే ఏటీసీ అధికారులు అత్యవసరం కాని సేవలన్నింటినీ నిలిపేసి




ఆ విమానాన్ని కాపాడేందుకు ప్రయత్నం మొదలు పెడతారు. సహాయం కోసం మేడే కాల్ ఇచ్చిన పైలట్ తన విమానం ఏ ప్రాంతంలో ఉంది? ఎంత ఎత్తులో ఉంది? ఎలాంటి ప్రమాదంలో ఉంది? విమానంలో ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే విషయాలు కూడా అందించాల్సి ఉంటుంది. దాన్ని బట్టి సహాయ చర్యలు ఎలా చేపట్టాలన్నది ఏటీసీ అధికారులు నిర్ణయిస్తారు. ఈ మేడే సిగ్నల్‌ను సాధారణంగా 121.5 మెగాహెడ్జ్, 243 మెగాహెడ్జ్‌లో పంపుతుంటారు. ఈ ఫ్రీక్వెన్సీలను ఏటీసీ అధికారులు అనుక్షణం పరిశీలిస్తుంటారు.

**ఎప్పటి నుంచి వాడుతున్నారో తెలుసా..?**

విమాన ప్రమాదాలు జరిగిన ప్రతిసారి ఒక పదం ప్రధానంగా వినిపిస్తుంది. అదే 'మేడే'. ఏదైనా పౌర విమానంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) కేంద్రానికి సహాయం కోసం ఆ విమానం పైలట్ పంపే అభ్యర్థనే ఈ 'మేడే'. పైలట్ మేడే.. మేడే.. మేడే అని మూడుసార్లు పలికి సిగ్నల్ పంపాడంటే విమానం అత్యంత ప్రమాదంలో ఉందని అర్థం. ఈ పదానికి అర్థమేంటి?

సివిల్ ఏవియేషన్ రంగంలో మేడే అనే పదాన్ని మొదట 1920లో వాడారు. లండన్‌లోని క్రోయ్‌డన్ విమానాశ్రయంలో రేడియో ఆఫీసర్‌గా పనిచేసిన ఫ్రెడరిక్ స్టాన్లీ మాక్‌ఫీల్డ్ ఈ పదాన్ని మొదట ఉపయోగించినట్లు రికార్డుల్లో ఉంది. ఇది ఫ్రెంచ్ పదమైన మైడెర్‌కు సమానార్థకం. ఫ్రెంచ్‌లో మైడెర్ అంటే సహాయం చేయండి (హెల్ప్ మీ) అని అర్థం. 1923 నుంచి అంతర్జాతీయ రేడియో కమ్యూనికేషన్ వాడే పైలట్లు, సముద్రయానం చేసే మెరైన్ సిబ్బంది ఈ మేడే పదాన్ని వాడటం మొదలుపెట్టారు. అధికారికంగా మాత్రం సివిల్ ఏవియేషన్ రంగం 1927 నుంచి ఈ పదాన్ని స్వీకరించింది. అత్యవసర సమయాల్లో మేడేతోపాటు ఎస్ఓఎస్ పదాన్ని కూడా వాడుతుంటారు. కానీ, మేడే పదమే బాగా ప్రాచుర్యంలో ఉంది.

# పాక్ గొంతు ఎండాల్సిందే

**ఇంటర్నెట్ డెస్క్:** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని దుయ్యబట్టారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా ఈ ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం. కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే విషయాన్ని పొందుపరిచారు. కానీ, ఒకసారి దీన్ని ఉల్లంఘిస్తే రక్షించడానికి ఇంకేమీ ఉండదు" అని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. "భారత్‌కు హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగిస్తాం. కెనాల్‌ను నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం. ఇన్నాళ్లూ పాక్ అన్యాయంగా నీటిని అందుకుంది. ఇకపై ఆ దేశం గొంతు ఎండాల్సిందే" అని అమిత్ షా దుయ్యబట్టారు.




1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో దీని అమలును భారత్ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపైనే ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..!

**మహిళా రిజర్వేషన్లతోనే 2029 ఎన్నికలు..**

ఈసందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై అమిత్ షా స్పందించారు. "నియోజకవర్గాల పునర్విభజనపై ఫిర్యాదు చేసేందుకు ఎవరి వద్దా ఎలాంటి కారణాలు లేవు. అన్ని అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకునే దాన్ని చేపట్టబోతున్నాం. ఎవరూ అసంతృప్తికి గురికారు. 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందునే డీఎంకే.. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోంది" అని హోంమంత్రి అన్నారు. ఇక, 2029లో జరిగే లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహిస్తామని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

**దిల్లీ:** ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధంపై భారత్ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తప్పుబట్టారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోందని అన్నారు. టెహ్రాన్‌పై, టెల్ అవీవ్ చేస్తున్న దాడులు చట్టవిరుద్ధమైనవిగా.. సార్వభౌమాధికార ఉల్లంఘనగా అభివర్ణించారు. ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయని సోనియా పేర్కొన్నారు. ఈ ఘర్షణలు అస్థిరతను మరింత తీవ్రతరం చేయడం వల్ల మరిన్ని సంఘర్షణలకు బీజాలు వేస్తాయన్నారు. ఇరాన్, అమెరికాల మధ్య అణు చర్చలకు మార్గం సుగమం అవుతున్న సమయంలో టెల్ అవీవ్ ఒక్కసారిగా టెహ్రాన్‌లోని అణుస్థావరాలపై దాడులకు దిగడం సరైన చర్య కాదని సోనియా అభిప్రాయం వ్యక్తంచేశారు. మరోవైపు ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమంలో గాజాలో 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు



కోల్పోయారన్నారు. ప్రస్తుతం గాజా కరవు అంచున ఉండడంతో అక్కడ మిగిలిఉన్న ప్రజలు తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. గాజాలో జరిగిన విధ్వంసం మళ్లీ ఇరాన్‌లో పునరావృతం అవకుండా మరింత ఆలస్యం అవ్వకముందే భారత్ కల్పించుకోవాలని అన్నారు. ఆ నీళ్లను మళ్లిస్తాం.. పాక్ గొంతు ఎండాల్సిందే: అమిత్ షా

భారత్‌కు ఇరాన్-ఇజ్రాయెల్‌లతో దీర్ఘకాలిక దౌత్య సంబంధాలు ఉన్నాయని సోనియా అన్నారు. ఇటీవల కాలంలో న్యూదిల్లీ, టెల్‌అవీవ్ మధ్య రక్షణ, వాణిజ్యం, నిఘా సహకారాన్ని విస్తరించినప్పటికీ.. టెహ్రాన్‌తో లోతైన చారిత్రక, నాగరిక, వ్యూహాత్మక సంబంధాలను కూడా కొనసాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, యుద్ధ నివారణ విషయంలో ఇరుదేశాలు చర్చలు జరపడానికి భారత్ తనవంతు చర్యలు తీసుకోవాలని సోనియా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో శుక్రవారం ఇరాన్ దౌత్యవేత్త మొహమ్మద్ జావాద్ హెుస్సేనీ మాట్లాడుతూ..తమపై ఇజ్రాయెల్ చేపడుతున్న దురాక్రమణను బహిరంగంగా ఖండించాలని భారత్ సహా ప్రపంచ దేశాలను కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ.. తమ దేశంలోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లలోని ఫుటేజ్ విడుదల చేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఓటర్ల గోప్యతా హక్కును పరిగణనలోకి తీసుకోవడంతో పాటు చట్టపరమైన ఆటంకాల కారణంగా వాటిని బహిరంగపర్చలేమని తేల్చి చెప్పింది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సీసీ ఫుటేజీలు బహిరంగపర్చాలని ప్రతిపక్షాల డిమాండ్లు చేస్తున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదే పదే డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయితే ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

**ఈసీ వర్గాలు ఏం చెప్పాయంటే..**

ఓటర్ల గోప్యత: సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు. తద్వారా వాళ్లపై వివక్ష లేదంటే బెదిరింపులకు పాల్పవచ్చు.

చట్టపరమైన పరిమితులు: ఈ ఫుటేజ్‌ను బయట పెట్టడం ద్వారా.. ప్రజాప్రతినిధుల చట్టం ఉల్లంఘన అవుతుంది. పైగా ఓటు వేయడం.. ఓటు వేయకపోవడం వ్యక్తిగత హక్కు అని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చింది.

అంతర్గత వినియోగం మాత్రమే: ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే. ఒకవేళ కోర్టు ఆదేశిస్తే మాత్రమే వాటిని పంచుతాం.

ఫుటేజ్ తొలగింపు: ఎన్నికల ఫలితాలపై 45 రోజుల్లోగా కోర్టులో పిటిషన్ దాఖలు కాకపోతే, ఆ తర్వాత వీడియో ఫుటేజ్‌ను తొలగించడం సాధారణ ప్రక్రియనే అని ఈసీ తెలిపింది




కిందటి ఏడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మయూతీ కూటమి ఘన విజయం సాధించింది. అయితే.. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తూ వస్తున్నాయి. అయితే ఆ ఆరోపణల్లో వాస్తవం లేదని ఈసీ పదే పదే చెబుతూ వస్తోంది.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ మధ్యే 2024 లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం కన్సాలిడేటెడ్, డిజిటల్ ఓటర్ రోల్స్‌ను ప్రచురించాలంటూ ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే, మహారాష్ట్రలో ఎన్నికల రోజు సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ బూత్‌లలో రికార్డ్ అయిన అన్ని %జజుఎ% ఫుటేజ్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఈసీ తాజాగా చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల ఫిక్సింగ్ అని.. ప్రజాస్వామ్యానికి ఇదొక విషమని పేర్కొంటూ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

## నవ తెలంగాణ ఎడిటర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**హైదరాబాద్,జూన్21(సూర్య రేఖ)** నవతెలంగాణ పత్రిక ఎడిటర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంపల్లి రమేష్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు శనివారం కలిసారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు ఎడిటర్ ను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు సంఘం కార్యక్రమాలపై చర్చించారు.

## మానవ ఆనందకర జీవితానికి యోగా ముఖ్యం

**డిసిపి ఏ.భాస్కర్**





**మంచిర్యాల,జూన్21(సూర్య రేఖ)** మానవ ఆనందకర జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని డిసిపి ఏ.భాస్కర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్,ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరై వ్యాయామం,యోగా చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ..యోగా ద్వారా మానసిక పరిపూర్ణత,శారీరక ఆరోగ్యం కలుగుతుందని,మానవ జీవితంలో ప్రతిరోజు యోగా,వ్యాయామానికి కొంత సమయం కేటాయించుకోవాలని తెలిపారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరమని ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న ప్రస్తుత యువత వారి దినచర్యలలో యోగాను భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా,శారీరకంగా సమతుల్యం సాధిస్తారని,ఎన్నో సమస్యలకు యోగ పరిష్కారం చూపుతోందని తెలిపారు. యోగాకు ఎలాంటి వివక్షత ఉండదని,ప్రతి ఒక్కరు యోగా చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంలో మనిషి మానసిక స్థితిని మెరుగుపరుచుకుని దృఢంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరంలో,జీవనశైలిలో మార్పులు సంభవిస్తాయని,అసంక్రమణ వ్యాధుల నుండి కాపాడుకోవడంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి దినం యోగా చేయడం పిల్లలకు అలవాటు చేయాలని,జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాలు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు వైద్యాధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పిల్లలు ఆయుష్ కార్యక్రమం ఇన్చార్జులు యోగాసనాలు సాధన చేశారు. అనంతరం యోగాలో శిక్షణ పొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,జిల్లా పౌర సంబంధాల అధికారియం కృష్ణమూర్తి వైద్యాధికారులు డాక్టర్ పద్మజ డాక్టర్ నీరజ,ఆయుష్ వైద్యులు రవికుమార్ డాక్టర్ ప్రసాద్,డాక్టర్ అనిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలి

**ఐపిసి తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు**

**హైదరాబాద్ :** మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలని ఐపిసి తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు నిచ్చారు. హైదరాబాద్ మారుతి నగర్ లో జరిగిన మాతృదేవోభవ సత్సంగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత మాతృ ప్రేమ యొక్క గొప్ప దనాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసి తల్లిని ఎప్పటికీ మర్చిపోరాదని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిని ప్రేమతో సంతోషంతో జీవించే విధంగా చూడాలని కోరారు. తల్లి గురువని ఆమె రుణం తీర్చుకోలేమని అంత కష్టపడి పెంచిన పిల్లలు తల్లిని ఎంత బాధపెట్టిన ప్రేమించి ఎప్పుడు తన పిల్లలు క్షేమంగా ఆరోగ్యంగా ఆయుష్ నిండుగా ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన తల్లిని ఎల్లవేళలా తలచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్, సెంట్రల్ కోఆర్డినేటర్ సెల్వ రాజు జాతీయ నాయకురాలు చిత్ర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్, భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ కుమారి సరిత , మహిళా నాయకురాలు ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యకర జీవనం









**యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి..**

**అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్**

**రాజేంద్రనగర్,జూన్ 21** యోగాతో ఆరోగ్యకర జీవనం సిద్ధిస్తుందని,ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ అన్నారు.యోగా దినోత్సవన్ని పురస్కరించుకొని అత్తాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ పార్కులో యోగా గురుజీ సుధాకర్ ఆధ్వర్యంలో యోగా డేను నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ...యోగా జీవితంలో భాగం కావాలని ఆమె ఆకాంక్షించారు.యోగా మన జీవితంలో భాగస్వామ్యం కావాలని చెప్పారు.నేటి యువత ఒత్తిడి నుంచి దూరం కావాలంటే. యోగా దివ్యౌషధం అని సంగీత గౌరీశంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా మంచి సాధనమన్నారు.నిత్యం యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, మారుతున్న జీవన విధానంలో యోగ చాలా బాగా ఉపయోగ పడుతుందని వివరించారు.ఆరోగ్యమే మహా భాగ్యమని,ఆరోగ్య సాధనకు యోగా ఒక చక్కని మార్గమన్నారు. రక్తపోటు,మధుమేహం వంటి జీవనశైలి వ్యాధుల నియంత్రణకు యోగా దోహదపడుతుందని చెప్పారు.ప్రజలు అందరూ నిత్యం యోగ సాధన చేయాలని,యోగ చక్కటి మార్గమని యోగ సాధన చేయడం ద్వారా మధు మెహం,రక్త పోటు వ్యాధులను నివారిస్తుందని తెలిపారు.యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని,ఇది వారి మెరుగైన జీవనానికి దోహదం చేస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కొమురయ్య ప్రభాకర్ కనకయ్య విజయ్ కుమార్,జయానంద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేథ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో మానవ రహిత వ్యవసాయమే లక్ష్యం




**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అధునాతన ప్రయోగశాల త్వరలోనే ప్రారంభిస్తాం..**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు**

**రాజేంద్రనగర్,జూన్ 21(సూర్యరేఖ)** వ్యవసాయ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం త్వరలో ప్రారంభించనున్న అరిసా ల్యాబ్ అత్యవసరమైనదని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు అభిప్రాయపడ్డారు.దేశంలోనే మొట్ట మొదటిసారిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇలాంటి సృజనాత్మకమైన ఆలోచన చేసి కృత్రిమ మేదస్సుతో కూడిన ప్రయోగశాలను నెలకొల్పుతున్నందుకు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను,ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. పిజెటిఏయూ లోని సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ ఆవరణలో ఎస్బిఐ సహకారంతో పిజెటిఏయు అగ్రిహబ్ ఏర్పాటు చేయనున్న ప్రయోగశాల ప్రీ లాంచ్ కార్యక్రమంలో రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ అరిసా ల్యాబ్ లో వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులతో పాటు,ఇతర సాంకేతిక కోర్సులను అభ్యసించే విద్యార్థులని విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు.అదే విధంగా విశ్వవిద్యాలయం చేపడుతున్న పరిశోధన విద్య, విస్తరణ కార్యక్రమాల రికార్డులను డిజిటలైజేషన్ చేయాలని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆయన సూచించారు. రానున్న 20 ఏళ్లలో వ్యవసాయం చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని తద్వారా ఆహార భద్రతకు పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు.ప్రస్తుతం వ్యవసాయ రంగం రెండు సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని అందులో మొదటిది అతివేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన వచ్చే మార్పు, రెండవది వ్యవసాయ రంగంపై యువత మక్కువ చూపకపోవడం ద్వారా వ్యవసాయ రంగం నుంచి నానాటికి బయటికి వస్తున్నారన్నారు.ఈ పరిస్థితుల్లో భవిష్యత్తులో వ్యవసాయ రంగం సుస్థిరంగా ఉండాలంటే మానవ రహిత వ్యవసాయమే శరణ్యమని తెలియజేశారు. దీనికోసం కృత్రిమ మేధస్సుతో కూడిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి రైతాంగానికి అందించినప్పుడే వ్యవసాయ రంగం సుస్థిరంగా ఉంటుందని అన్నారు.వ్యవసాయ రంగంలో విస్తృతంగా డ్రోన్లు,రోబోలను అందుబాటులో అందుబాటులోకి తేవడం నేలలోని పోషక పదార్థాలను అంచనా వేయటం వివిధ పంటలలో పోషకాల వినియోగానికి సంబంధించిన యాజమాన్య పద్ధతులను కృత్రిమ మేధస్సుతో కూడిన పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి రైతాంగానికి అందించటం,వివిధ పంటల్లో తరచుగా వచ్చే తెగుళ్లు,కీటకాల యాజమాన్యంలో కృత్రిమ మేధస్సుతో కూడిన యాజమాన్య పద్ధతులను అభివృద్ధి చేసి అందించడమే ఈ నూతన ప్రయోగశాల ప్రధాన లక్ష్యమని ఉపకులపతి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులుచెట్టి ఈ ప్రయోగశాల ఏర్పాటుకు సహకారం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు అగ్రి హబ్, సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్..

**జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్తాం..**

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదగిరి భాస్కర్**

**రాజేంద్రనగర్,జూన్ 21(సూర్యరేఖ)** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుదిశ్వాస వరకు పోరాడిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదగిరి భాస్కర్ అన్నారు.శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా యాదగిరి భాస్కర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు.ప్రజలను చైతన్యపరిచిన మహా మనిషి జయశంకర్ గారు అని యాదగిరి భాస్కర్ పేర్కొన్నారు.సామాజిక ఉద్యమాలను ప్రోత్సహిస్తూ సామాజిక చైతన్యం ప్రతి వ్యక్తికి అవసరమని తెలంగాణ ఏర్పాటు అయితే అట్టడుగు వర్గాలు తల ఎత్తుకొని జీవించే స్థితిని పొందుతారని సామాజిక న్యాయం జరుగుతుందని లేని పక్షంలో సామాజిక,ప్రజాస్వామ్య తెలంగాణ దిశగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారని గుర్తు చేసారు.జయ శంకర్ సార్ ఉద్యమాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఉద్యమకారుడిపై ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్తామని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.



## పేదవాడి ఇంటికలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....




**శివంపేట,జూన్21(సూర్యపేట).**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారముతో శివంపేట్ మండలం కొంతాన్ పల్లి,పోతులబోగుడ,బంజారా తాండ,తౌరియా తాండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల ప్రభుత్వమే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి పేదవాడి ఇంటికలను సహకారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్,తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాధవరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి,రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్ శరభయ్య పటేల్,బిక్షపతి,విశ్వనాథం,నర్సింలు,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు,పంచాయతీ సెక్రెటరీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ప్రాంగణంలో యోగా ఆసనాలు



**మందమర్రి,జూన్21(సూర్య రేఖ)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ పని చేస్తున్న ప్రాంగణంలో యోగా ఆసనాలు వేశారు.యోగా దినోత్సవం సందర్భంగా డిఆర్డిఓ,ఎంపీడీవో ఏపీవో ఆదేశాల మేరకు శనివారం మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య ఆధ్వర్యంలో కూలీలతో యోగ ఆసనాలు వేయించారు.ఈ సందర్భంగా ఈద లింగయ్య మాట్లాడుతూ..మానసిక ప్రశాంతత పొందడానికి,శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి,ఒత్తిడి ఆందోళన తగ్గించేందుకు,ఏకాగ్రత జ్ఞాపకశక్తి మానసిక ప్రశాంతతను యోగా పెచ్చుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి హామీ లేబరు సాటపూర్ తిరుపతి గారు బొజ్జ నాగయ్య, నల్లెల్లి సత్తయ్య దొంతమాల వెంకటరాజు,బేర సుజాత,బొజ్జ రాజమణి నల్లెల్లి లక్ష్మి, బేర దీప కుంటాల మల్లయ్య,ఇగిరపు వినోద తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు



**మందమర్రి,జూన్21(సూర్య రేఖ)** హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మంత్రి వివేక్ వెంకటస్వామి స్వగృహంలో శనివారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు. కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసినట్టు నల్లల ఓదెల కుమారుడు సందీప్ సన్నీ తెలిపారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కోలుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలను మంత్రి వివేక్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి ఆశీస్సులు ప్రజల దీవెనలతో నల్లాల ఓదెలు కోలుకున్నారని వివేక్ అన్నారు.ప్రజాక్షేత్రంలోకి తిరిగి వచ్చి ప్రజలకు సేవ చేయాలని కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తన పూర్తి సహకారం ఉంటుందని మంత్రి అన్నారు.

# శివలాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులకు బుక్స్,బ్యాగ్స్ పంపిణీ





**నాంపల్లి,జూన్21(సూర్యరేఖ)** ఖైరతాబాద్ వాసి ప్రముఖ సంఘ సేవకులు శివలాల్ యాదవ్ 23వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం శివలాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి తనయులు ట్రస్ట్ వ్యవస్థాపకుడు మహేష్ యాదవ్ ఖైరతాబాద్ లోని మూడు ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు పాఠశాల బ్యాగులు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లంగర్ హౌస్ అఖిల భారత యాదవ్ సంఘం అధ్యక్షులు అరెల్లా శ్రీశైలం యాదవ్,హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి,సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు మహేష్ యాదవ్ మాట్లాడుతూ... ఈ రోజుల్లో తల్లిదండ్రులను పట్టించుకోని పరిస్థితుల్లో భగవంతుని ఆశీర్వాదంతో పేద విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. నా 12 నెలల ఆదాయంలో ఒక నెల ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తానని నిర్ణయించుకున్నాను" అని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటా స్కూల్ ప్రారంభ సమయంలో పుస్తకాలు,వేసవిలో తాగునీటి పంపిణీ చలికాలంలో దుప్పట్లు పంపిణీ వంటి సేవలు అందించబడుతున్నాయని తెలిపారు. అలాగే పేదవారి మరణాల సందర్భంలో అంత్యక్రియల ఖర్చుగా రూ. 3000 నుండి రూ. 5 000 వరకూ ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లంగర్ హౌస్ అఖిల భారత యాదవ్ సంఘం కోశాధికారి అరెళ్ల వెంకటేశ్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,లక్ష్మణ్ యాదవ్ మహేందర్ బాబు సుధాకర్ యాదవ్ పృథ్వీరాజ్ కె. రాజు ఖైరతాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడు కె. కుమార్ యాదవ్,యాదవ సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం. మల్లికార్జున యాదవ్ స్తానిక నాయకులు గంగాధర్ యాదవ్ చందు విశాల్,సుధాకర్ యాదవ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి అద్భుతమైన మార్గం 'యోగా'





**మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశంతో పోలీస్ శాఖ అవగాహన**

**మందమర్రి,జూన్21(సూర్య రేఖ)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో సామూహిక యోగా సాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం సాధ్యమని చాటుతూ,ఇదే వేదికగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాల నిరోధ వారోత్సవాల" అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..యోగా మనస్సుకు ప్రశాంతతను,శరీరానికి దృఢత్వాన్ని ఇస్తుందన్నారు. నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ విలువైన భవిష్యత్తును కుటుంబాల ఆనందాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అమ్మకం, సరఫరాకు సంబంధించిన అనుమానిత సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించడం ద్వారా ప్రజలు తమవంతు సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. "యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్" లో భాగంగా,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంతో పోలీస్ శాఖ ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిందని సీఐ తెలిపారు. అనంతరం కార్యక్రమ ముఖ్య అతిథి దేవేందర్ మాట్లాడుతూ..శారీరక ఆరోగ్యానికి యోగా ఎంత అవసరమో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా సామాజిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. యోగా దినోత్సవం వంటి పవిత్రమైన వేదికపై మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం అభినందనీయమని మందమర్రి పోలీసులను కొనియాడారు. అనంతరం యోగా గురువుల పర్యవేక్షణలో యోగా సాధకులు,పోలీస్ సిబ్బంది,సింగరేణి కార్మికులు ప్రజలు ఉత్సాహంగా సామూహిక యోగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట ఎస్సై మందమర్రి ఎస్సై రాజశేఖర్,పోలీస్ సిబ్బంది సింగరేణి అధికారులు,యోగా సాధకులు మందమర్రి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత..

**ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి..**
**ఘనంగా ఉప్పర్ పల్లి సాయిబాబా దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం..**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ ఇంద్రపాల్ రెడ్డి**





**రాజేంద్రనగర్,జూన్ 21(సూర్యరేఖ)** ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ ఇంద్రపాల్ రెడ్డి తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్ పల్లిలోని సాయిబాబా ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజామునే పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ భజనలు హోమాలు కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం చైర్మన్ సామ ఇంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ...నానాటికి అడుగంటుతున్న హిందూ ధర్మాన్ని పరిరక్షించాలంటే దేవాలయాల పరిరక్షణ ముఖ్యమన్నారు. సొంత నిధులతో సాయిబాబా దేవాలయం నిర్మించామని తెలిపారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈమేరకు ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలు స్వీకరించారు. దేవాలయాల అభివృద్ధికి సహ కారం అందిస్తానని ఆలయం చైర్మన్ సామ ఇంద్రపాల్ రెడ్డి తెలిపారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పాత్రికేయుల సమస్యలను పరిష్కరించండి

**చిన్న పత్రికలను ఆదుకోవాలి**
**సమాచార శాఖ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



**మంచిర్యాల,జూన్21(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్రంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ సీహెచ్ ప్రియాంకను టీడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కోరడం జరిగిందని టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు,పద్మనాభరావు తదితరులు శనివారం పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రలో ప్రధానంగా చిన్న పత్రికల యజమానులు,సంపాదకులు,విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను మామిడి సోమయ్య కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. గత సంవవత్సరం కాలంగా ప్రభుత్వం నుంచి రావలసిన ప్రభుత్వ ప్రకటనల బిల్లులు రాకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అదే విధంగా ఆర్ఎన్ఐ గుర్తింపు పొంది రెగ్యులారిటీ ఉన్న చిన్న,మధ్య తరహా పత్రికలను ఎంప్యానల్ చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు,హెల్త్ కార్డులు,అక్రెడిటేషన్ కార్డులు తదితర అనేక సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలకు సంబంధించి ఆమె అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## స్కాలర్షిప్ పెంచాలని రిజిస్ట్రేషన్ నిలిపివేసిన పిహెచ్ డి విద్యార్థులు..

**ప్లకార్డులతో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద నిరసన తెలిపిన పిజి,పి.హెచ్డి విద్యార్థులు**



**రాజేంద్రనగర్,జూన్21(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని ముట్టడించారు. దాదాపు రెండు దశాబ్దాలుగా స్కాలర్షిప్ పెంచకుండా విద్యార్థుల మీద అదనపు భారాన్ని వేస్తూ,పెంచుతామని కాలయాపన చేస్తున్నరని విద్యార్థులు మండిపడుతున్నారు. స్కాలర్షిప్ పెంచకుండా ఫీజులు మాత్రం సంవత్సరానికి 10శాతం పెంచుతూ విద్యార్థులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని విద్యార్థులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. నాణ్యమైన పరిశోధనలు చేపట్టాలని విద్యార్థులకు ఆదేశాలు జారీ చేస్తూ ఆదేశాలకు అనుగుణంగా,దానికి అవసరమైన ఆర్థిక అవసరాలను మాత్రం తీర్చడం లేదని విద్యార్థులు రిజిస్ట్రేషన్ నిలిపివేసారు. రోజురోజుకీ పెరుగుతున్న జీవన ప్రామాణికల దృష్ట్యా విద్యార్థుల స్కాలర్షిప్ ను కూడా పెంచాలని డిమాండ్ చేసారు. నాణ్యమైన పరిశోధనలకు విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం కలగకుండా వర్సిటీ విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. దీనిలో భాగంగా గత పది రోజుల నుంచి పీహెచ్డీ విద్యార్థులు వారి యొక్క రెండవ సెమిస్టర్ రిజిస్ట్రేషన్ ను నిలిపివేశారు. స్కాలర్షిప్ పెంచకుండా రిజిస్ట్రేషన్ చేసుకోబోమని విద్యార్థులు స్పష్టంగా తెలియజేశారు. వర్సిటీ అధికారులు సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీజీ,పీహెచ్డీ విద్యార్థులందరూ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్న ప్రభుత్వం..

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బేషరతుగా తక్షణం విడుదల చేయాలి ..**
**బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి**



**రాజేంద్రనగర్,జూన్ 21(సూర్యరేఖ)** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా కేసు నమోదు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారనీ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. విదేశాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయడమేనా మీపాలన? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ నాయకుల మీద ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేతగాక, ప్రభుత్వం మీద ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను తట్టుకోలేక ప్రజల దృష్టి మళ్లించటానికి ఇలాంటి డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టినా,కేసులు నమోదు చేసినా అరెస్టులు చేసినా ప్రజా సమస్యల పట్ల బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని పోరెడ్డి ధర్మారెడ్డి తేల్చిచెప్పారు.

# జీహెచ్ఎంసీలో భారీగా టౌన్ ప్లానింగ్ అధికారుల బదిలీలు..సీపీ,ఏసీపీలకు స్థానచలనం

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్21(సూర్యరేఖ)** జీహెచ్ఎంసీ పరిధిలో జీహెచ్ఎంసీ ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్ పైనే ఫిర్యాదులుతోపాటు పలువురు అధికారులపై అవినీతి ఆరోపణలు రావడం కారణంతో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్వీ కర్ణన్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారుల ప్రక్షాళన చేసి 27 మంది టౌన్ ప్లానింగ్ అధికారుల స్థానచలనం కల్పిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మధ్యకాలంలో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులు స్థానంలో ఉన్న ఖాళీల భర్తీతో పాటు పలువురు అధికారుల పనితీరు ఆధారంగా బదిలీలు గావించారు.సెక్షన్ ఆఫీసర్లుగా ఉన్న పలువురికి ఏసిపిలుగా ప్రమోషన్స్,పోస్టింగ్ లు,వివిధ మున్సిపాలిటీల నుంచి వచ్చిన ఏడుగురు అధికారులకు సర్కిల్ ఏసిపిలుగా పోస్టింగ్ లు ఇచ్చారు.

**-పోస్టింగ్ లు ఈ విధంగా ఉన్నాయి..**

మెహిదీపట్నం ఏసిపిగా ఉన్న కృష్ణమూర్తి ఉప్పల్ కి, గాజుల రామారం ఏసిపిగా సుమిత్ర,అల్వాల్ ఏసిపిగా శ్రీనివాస్ రెడ్డి,పావని కర్వాణ్ నుంచి సికింద్రాబాద్ ఏసిపిగా బదిలీ,విజయలక్ష్మికి హయత్ నగర్ ఏసిపిగా బదిలీ,నరేష్ హెడ్ ఆఫీస్ కి ఏసిపిగా పోస్టింగ్,సుధాకర్ సెక్షన్ నుండీ ఏసిపిగా ప్రమోట్ చేస్తూ చంద్రయాన్ గుట్ట,రమేష్ కుమార్ కూకట్‌పల్లి ఏసిపి నుండి గోషామహల్ కి,తాండూరు నుండి లాలప్ప ఏసిపి శేరిలింగంపల్లి జోనల్ కి బదిలీ,జీషణ్ సెక్షన్ ఆఫీసర్ నుండి ఏసిపిగా ప్రమోట్ చేస్తూ కూకట్‌పల్లి ఏసిపిగా బదిలీ,భానుచందర్ చంద్రయాన్ గుట్ట ఏసిపిను సంతోష్ నగర్ ఏసిపిగా బదిలీ మంజుల సింగ్ ఏసిపి గోషామహల్ నుండి కులీ కుతుబ్ షా ఏసిపిగా బదిలీ,స్వామి ఏసిపి సంతోష్ నగర్ నుండి మెహేధిపట్నం ఏసిపిగా బదిలీ పి.రమేష్ సెక్షన్ ఆఫీసర్ కుత్బుల్లాపూర్ నుండి చందానగర్ బదిలీ,ఎం.డి అగ్బర్ అహ్మద్ సెక్షన్ ఆఫీసర్ హయత్ నగర్ నుండి శేరిలింగంపల్లి బదిలీ ఎస్.కె సురేష్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ ఉప్పల్ నుండి జూబ్లీ హిల్స్ కి బదిలీ,మహేందర్ సెక్షన్ ఆఫీసర్ ఫలక్నుమా నుండి గోషామహల్ కి బదిలీ జె.కె నరేష్ సెక్షన్ ఆఫీసర్ గోషామహల్ నుండి చార్మినార్ కి బదిలీ,సోమేశ్వర్ కూకట్పల్లి నుండి హయత్ నగర్ సర్కిల్ కి బదిలీ,తుల్జసింగ్ సెక్షన్ ఆఫీసర్ గాజులరామారం నుండి ఉప్పల్ సర్కిల్ కి బదిలీ,నరేష్ సెక్షన్ ఆఫీసర్ యూసఫ్గూడా నుండి ఫలక్నుమా కి బదిలీ,మధు సెక్షన్ ఆఫీసర్ పటాన్ చేరు నుండి కూకట్‌పల్లి బదిలీ,బి.వీ ప్రకాష్ సెక్షన్ ఆఫీసర్ కార్వాన్ నుండి మెహిదీపట్నంకి బదిలీ రోహన్ ఠాకూర్ సెషన్ ఆఫీసర్ చందానగర్ పోస్టింగ్ రామచందర్ సెక్షన్ ఆఫీసర్ సరూర్ నగర్ నుండి ఫలక్నుమాకి బదిలీ,ముకేష్ సింగ్ సెక్షన్ ఆఫీసర్ చార్మినార్ నుండి గాజుల రామారం బదిలీ ప్రభావతి కార్వాన్ సెక్షన్ ఆఫీసర్ గా పోస్టింగ్ ఇచ్చారు.




## సర్ మౌంట్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం..



**ఉప్పల్,జూన్21(సూర్యరేఖ)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సర్ మౌంట్ పాఠశాల చైర్మన్ బాణాల విజేందర్ రెడ్డి పిల్లలు యోగాసనాలు,యోగ ప్రాముఖ్యతను వివరించారు.చైర్మన్ బాణాల విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ...యోగా అనేది కేవలం వ్యాయామం కాదని అది మన మనసును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే ఒక మహోన్నత సాధనమన్నారు.ప్రతిరోజు యోగా ద్వారా పిల్లలకు ఏకాగ్రత,క్రమశిక్షణ పెంపొదించవచ్చని యోగ ద్వారా భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పవచ్చని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు,అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బాణాల విజయేందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రావ్య,ఉపాధ్యాయులు,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే పల్లా ను పరామర్శించిన ఉప్పల్,అంబర్ పేట ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్



**ఉప్పల్,జూన్ 21(సూర్యరేఖ)** ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వాళ్ళు ఆకాంక్షించారు.

# మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మిత్ర కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు





**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 21(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రేస్ సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ అయిందాల మిత్రకృష్ణ బృందంతో సచివాలయంలోని ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రకృష్ణ మట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తలను గౌరవిస్తూ ప్రజా సేవకు సముచిత అవకాశాలు కల్పించే పార్టీ అని మరోసారి నిరూపితమైందని అన్నారు. ఎన్.ఎస్.యూ.ఐ నుండి మొదలైన ఆయన ప్రస్థానం ఈరోజు రాష్ట్ర మంత్రిగా అధిరోహించడం గర్వకారణం అన్నారు.ప్రజల ఆత్మీయతతో అంకితభావంతో ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖలో మరింత సేవచేయాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు మిత్రా అభిషేక్,టి.నర్సింగ్ రావు,ఉమేష్,మహేష్కర్ విజయ్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి బాలయ్య స్ట్రీట్ లో త్వరలో సీసీ రోడ్లు వేయిస్తాం..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,జూన్ 21(సూర్యరేఖ)** నాచారం రాఘవేంద్రనగర్ లోని చర్చి బాలయ్య స్ట్రీట్ లో సిమెంటు రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా ఉన్నాయని కొత్త సిమెంట్ రోడ్లు వేయాలని కాలనీవాసులు శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అతి త్వరలోనే చర్చి బాలయ్య స్ట్రీట్ లో సిమెంట్ రోడ్లు వేయిస్తామని వారికి హామీ ఇచ్చారు.డివిజన్ ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తులకు చేసినట్లు వెల్లడించారు.డివిజన్ పరిధిలోని దాదాపు అన్ని కాలనీలో మంచినీటి పైప్లైన్ల పనులు పూర్తయ్యాయని సిసి రోడ్లు త్వరలో పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ కట్టబుచ్చన్నగౌడ్ ఖాదర్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకులు





**బెల్లంపల్లి,జూన్21(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీ శక్తికేంద్ర ప్రముఖ్ బసబోయిన యుగేందర్ పరిధిలోని బూత్ నెం.104 లో బూత్ అధ్యక్షుడు పుల్లే ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాల విజయవంతమైన పాలనను పురస్కరించుకుని శక్తి కేంద్రంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ధారకళ్యాణి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పాల్గొన్నారు.మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. నరేంద్ర మోడీ పరిపాలనలో దేశ అభివృద్ధిని బస్తీ వాస్తవ్యు లకి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేశ రక్షణ,ఆర్థికాభివృద్ధి,సామాజిక సంక్షేమం వంటి అంశాలపై కన్నాల బస్తీ ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడమైంది.ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగుదామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. జైహింద్ఈ కార్యక్రమంలో ప్రముఖులు జనరల్ సెక్రటరీ అరవింద్,కునురాజుల ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కల్లేపల్లి నవీన్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ పుల్లరి రాము సీనియర్ నాయకులు వోడ్నాల స్వామి జీదుల రాములు,ఆకుల శంకర్, బస్తీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించాలని అనురాగ్ కాలేజీ యాజమాన్యాన్ని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూన్ 21 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నూతనంగా బిటెక్ చదివే విద్యార్థులకు ఫీజులో రాయితీ కోసం జోడీమెట్ల పరిధిలోని వెంకటపూర్ లోని అనురాగ్ యూనివర్సిటీ యాజమాన్యాన్ని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు.ఈ సందర్భగా సానుకూలంగా స్పందించిన యాజమాన్యం తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం ప్రదీప్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, పిల్లి నాగరాజు,కాలేరు జైనవీన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి





కార్పొరేటర్ బోహిని దర్శన్.

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 21(సూర్యరేఖ)** జియాగూడ కుర్మ బస్తీ శ్రీరంగనాథ స్వామి కల్చరల్ అసోషియేషన్ లో జనహిత సేవా ట్రస్ట్,సొసైటి ఫర్ రూరల్ డెవలప్మెంట్ కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ హాజరై ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని,దురలవాట్లకు దూరంగా ఉండాలని జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ సూచించారు.కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్ పీడియాట్రిక్స్ గైనకాలజి ఆర్థోపెడిక్ వైద్యులు 200 మందికి ఉచితంగా బీపీ,షుగర్ పరీక్షించి,ఆరోగ్య సలహాలను మందులు టానికులు అందజేశారు.ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాస్, మోకాలు నొప్పులు నడుము నొప్పులు ఉన్నవారికి వ్యాయామాలను చూపించారు.భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి,రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు.ఈ శిబిరంలో నవభారత్ సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణ శ్రీరంగనాథ స్వామి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ కుర్మా,బీజేపీ నాయకుడు రాజేందర్ డిగన్ ఎస్.ఆర్.డి.కో ఆర్డినేటర్ ఇందిరాభారతీ సంధ్యారాణి జ్యోత్స్న,జనహిత క్యాంప్ కో-ఆర్డినేటర్ నర్సింగ్ రావు,కిమ్స్ ఫౌండేషన్ కో - ఆర్డినేటర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.


# మల్లాపూర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూన్21(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో నిర్మించిన సమావేశపు ప్రాంగణాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల,మీర్పేట్ - హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్,లతో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...డివిజన్ పరిధిలోని వివిధ కుల సంఘాలకు,కాలనీ సంక్షేమ సంఘాలకు సమావేశాలు నిర్వహించేందుకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని, కేఎల్ .రెడ్డినగర్ కాలనీలో రూ.14 లక్షలతో సీసీ రోడ్డు పనులకు రూ 9.25 లక్షలతో భూగర్భ డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీఎచ్ఎంసి,కాప్రా సర్కిల్ డిడిఈ. రూపా ఏఈ. శ్రవంతి జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ వివిధ కులసంఘాల ప్రతినిధులు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం,ప్రపంచ సంగీత దినోత్సవం







**ఉప్పల్,జూన్ 21(సూర్యరేఖ)** ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం,ప్రపంచ సంగీత దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ పసల నేతృత్వంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆక్యుపంక్చర్, యోగా థెరపి శిక్ష కులు గోపాల్ చొట్టాయి విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల యోగా శిక్షకులు కరుణాకర్ రావు విద్యార్థులకు యోగాసనాలను చేయిస్తూ,యోగా ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ,అవగాహన పరచడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసెఫ్ పసల మాట్లాడుతూ...మన దైనందిన జీవితంలో యోగా చేయడం అనేది ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందనీ,ప్రతి ఒక్కరికి మానసిక,శారీరక వికాసానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని వివరిస్తూ,ప్రతి ఒక్కరూ యోగా పట్ల అవగాహన పెంచుకొని,యోగ సాధన చేయాలని ఉద్బోధించారు. ప్రపంచ సంగీత దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ సంగీతం నేర్చుకోవాలని ప్రోత్సహించారు. సంగీతం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని మన హృదయ స్పందన కూడా ఒక సంగీతమే అని సందేశమిచ్చారు.



విద్యార్థులు సంగీత కచేరీలో భాగంగా లలిత సంగీతం,వివిధ వాయిద్యాల ద్వారా సంగీతాన్ని వినిపిస్తూ కార్యక్రమాన్ని ఉర్రూతలూగించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపాల్ చొట్టాయి మాట్లాడుతూ...ప్రతి విద్యార్థిలో మానసిక శారీరక వికాసం కలగాలంటే గురువులే ముఖ్యపాత్రను పోషిస్తారని వివరించారు. విద్యార్థులు పరిశీలన ద్వారా అన్నీ నేర్చుకుంటారని , ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,నైతిక విలువలు కలిగి ఉండాలని చెప్పడం జరిగింది.ప్రతి రోజు యోగా సాధన చేయాలని తెలియజేశారు.అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్,ఫిషరీస్ చైర్మన్,లను కలిసిన నాయకులు



**నిజాంపేట,జూన్21(సూర్యరేఖ)** ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజు,ఫిషరీస్ కోఆప్షన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,లను శనివారం నిజాంపేట మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేయాలని విన్నవించారు. వెంకటాపూర్ (కె)గ్రామంలో పాత సొసైటీ పునరుద్ధరించాలని కోరగా త్వరలోనే సమస్యను పరిష్కరించి కొత్త సభ్యులకు అవకాశం కల్పించేలా చర్యలు చేపడతామని,రానున్న రోజుల్లో మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి తోడుపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల మహేందర్,అల్లుడు జగన్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి..

మెదక్ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్..



**నిజాంపేట,జూన్21(సూర్యరేఖ)** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని మెదక్ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ గిజ్జ శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలంలో శనివారం స్థానిక పోలీసుల సహాయంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న ప్రైవేట్ స్కూల్ రెండు బస్సులను సీజ్ చేశారు.ఫిట్నెస్ లేకుండా రోడ్లపై రావొద్దని పాఠశాల యాజమాన్యాలు నిబంధనల్ని పాటించాలని సూచించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, ప్రసాద్,ముజాహిద్ అలీ,ఉన్నారు.

## రైతు భరోసా డబ్బులు బ్యాంకులో ఇవ్వడం లేదని రైతులు ఆందోళన..




**నిజాంపేట,జూన్21(సూర్యరేఖ)**వర్షాకాలంలో పంట సాగు చేసుకునేందుకు రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధులు రైతులకు ఇవ్వకుండా బ్యాంకులో రుణం చెల్లించాలని లేదా వడ్డీ చెల్లించాలని అని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వారి అకౌంట్లోను బ్లాక్ లో పెడుతున్నారని రైతులు తీవ్ర ఆందోళన చెందారు.ఈ మేరకు నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు పరిధిలోని రైతులు రైతు భరోసా నిధులు వచ్చాయని,పంట సాగుకు ఉపయోగపడతాయని ఆశతో బ్యాంకు దగ్గరికి వెళ్తే వారికి నిరాశనే ఎదురైంది బ్యాంకులో క్రాప్ లోన్ ఉందని క్రాప్ లోను కట్టాలని లేదా వడ్డీ చెల్లించాలని రైతుల అకౌంట్లను బ్లాక్ లో పెట్టారని రైతులు ఆరోపిస్తున్నారు రైతు భరోసా నిధులు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## ప్రతి రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రతి రోజు యోగా సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని అయ్యుష్, జిల్లా స్పోర్ట్స్ అథారిటి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకొంటున్న ఆహారం తో చిన్న వయస్సులోనే రోగాల భారిన పడుతున్నారన్నారు. పాతకాలంలో యాభై ఏండ్లు దాటినా ఎటువంటి వ్యాధులు లేకుండా సంపూర్ణ ఆరోగ్యం తో జీవించారన్నారు. నేటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ముప్పై ఇదేండ్లకే షుగర్, బిపి ల భారిన పడుతున్నారన్నారు. సంపూర్ణ ఆరోగ్యం తో జీవించాలంటే మన జీవితంలో ప్రతి రోజు యోగా ను చేర్చాలన్నారు. అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం తోపాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్డివో మధుసూదన్ తోపాటు జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం





## అధ్యక్షులు చెల్లోజు ఎల్లాచారి

**ఉప్పల్,జూన్21(సూర్యరేఖ)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఫెవికాల్ చాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లా చారి ఆధ్వర్యంలో రామంతపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.క్లబ్ సభ్యు లందరూ యోగాసనాలు వేసి యోగ వలన కలిగే ప్రయోజనాలు సభ్యులకు తెలుపడం జరిగింది. యోగ ప్రతి ఒక్కరి జీవి తంలో ప్రతిరోజు దినచర్యలో అలవాటు చేసుకో వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫెవికాల్ ఇంచార్జ్ అజయ్ ఠాకూర్,క్లబ్ సభ్యులు పూసల కనకాచారి, విశ్వనాధుల రామకృష్ణ మాతంగి ధనంజయ,వడ్ల బ్రహ్మాచారి,పగిడోజు నర్సింహ్మాచారి, కేతోజురాఘ వాచారి కేతోజు కృష్ణచారి,మట్ట అరవింద్ తదితరు లు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





**ఉప్పల్,జూన్21(సూర్యరేఖ)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డివిజన్లోని గోఖలేనగర్ లోని యాదవ సంఘం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో హబ్సిగూ డ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొన్నారు.అనంతరం రవీంద్రనగర్ లోని కెప్టెన్ వీరా రాజారెడ్డి ఉద్యాన వనంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో పాల్గొని యోగ ఆసనాలు వేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... యోగ అందరూ ప్రతి రోజు చేయాలని తద్వారా మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా కార్యక్రమ నిర్వాహకులు, బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ కొండెరు స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్





**నిజాంపేట,జూన్21(సూర్యరేఖ)** మండల పరిధిలో ని నందగోకుల్,నస్కల్ గ్రామాలకు చెందిన స్వప్న అనారోగ్య కారణంతో స్వర్గస్తులైనారు.ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన లీలా గ్రూపు సభ్యులు ఇట్టి సమాచారాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలియజేయగా శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ. 5వేలతోపాటు 25 కేజీల బియ్యం అంద జేశారు.అదేవిధంగా నస్కల్ గ్రామానికి చెందిన తంగలపల్లి( సాకలి)సత్యం అనారోగ్యం గుండెపో టుతో మరణించడం జరిగింది.ఈ కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.పేద వాళ్లకు మీరు అందించే సహాయం చాలా గొప్పది ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉండాలని దీవించారు.పెద్ద మనసు చేసుకొని మా ఊరికి వచ్చి పేదవాళ్లను ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిద్ద రాములు ఎల్లంయాదవ్,దుబాసి సంజీవ్ సాకలి శ్రీనివాస్ రవి,శ్రీనివాస్, కుమార్ భూపతి రెడ్డి, రమేష్,పాపా గౌడ్ సతీష్ చరణ్ పోచయ్య రాజు బాబు,సురేష్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేద కల నిజమాయే..

### నార్లపూర్ లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..



**నిజాంపేట,జూన్21(సూర్యరేఖ)**మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాంపేట మండలానికి సంబంధించి 293 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నార్లపూర్ గ్రామానికి 28 ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణానికై భూమి పూజ చేపట్టామన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణానికి సహకరిస్తూ వారి జీవితంలో కొత్త వెలుగుకు స్వీకారం చూడుతున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు నిజాంపేట మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సావిత్రి,మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గ్రామ అధ్యక్షులు నాగరాజు,ఉపాధ్యక్షులు శ్రీశైలం,నీలం బాబు కృష్ణారెడ్డి రవి కుమార్ లక్ష్మణ్, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ లో ఘనంగా యోగా దినోత్సవం




**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 21 (సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడు దమ్మాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వినేష్ సింగ్,పూర్ణచందర్,ఆకుల గోవర్ధన్,బాల ప్రసాద్ తివారి,శ్రీకాంత్,నాగేంద్ర ప్రకాష్ రెడ్,గోల్కొండ డివిజన్ అధ్యక్షులు గంప సతీష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు సరళ,యోగా ఇన్చార్జి సంతోష్,ఆంజనేయులు పరిసర ప్రాంత వాసులు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దమ్మాటి శ్రీకాంత్ మాట్లాడుతూ...యోగా ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ చేయాలని,శరీరానికి ఆరోగ్యం,మనసుకు ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రధాని మోదీ యోగాను ప్రపంచానికి పరిచయం చేశారని,ప్రస్తుతం 102 దేశాల్లో యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు.

## విజ్ఞాన్ యూనివర్శిటి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి..

### ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన మాల మహానాడు ప్రతినిధులు



**హైదరాబాద్,జూన్ 21(సూర్యరేఖ)** భూదాన్ పోచంపల్లి విజ్ఞాన్ యూనివ ర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే దళిత విద్యార్థి మృతి చెందారని కళాశాల యూజీసి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని,తక్షణమే దాని గుర్తింపు ను రద్దు చేయాలని మృతుని కుటుంబ సభ్యులతో కలిసి కళాశాలపై మాలమహానాడు ప్రతినిధులు ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తంకు ఫిర్యాదు చేశారు.తగువిచారణ జరుపు తామని హామీ వారికి వైస్ చైర్మన్ హామీ ఇచ్చారు.రెండు నెలలైనా విద్యార్థి మృతిపై యాజమాన్యం కనీస వివరణ ఇవ్వలేదని,కళాశాల ముట్టడికి సిద్ధమని మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మృతుడి విద్యార్థి తండ్రి బొడ్డు బానుప్రతాప్ రజని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షులు అల్లిబిల్లి మహేందర్,భైరి హరి,తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్ జారీ..



**కామారెడ్డి,జూన్21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలోని గత సంవత్సరం డయేరియా సోకిన ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు సరిగా లేకపోవడంతో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ సంబంధిత లింగంపేట్ పంచాయతీ కార్యదర్శికి షోకాస్ నోటీసు జారీచేయాలని,జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పక్కాగా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.లేనిచో చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లింగంపేట్ పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్,డిఆర్డిఓ సురేందర్, మండల స్థాయి అధికారులు,తదితరులు ఉన్నారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం





**నిజాంపేట,జూన్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యోగా గురువు గుడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...పూర్వకాలం మహర్షులు ఋషులు యోగను ధ్యానించే వారిని యోగా చేయడం వల్ల ఆరోగ్యపరమైన ఎన్నో లాభాలు కలుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం గొప్ప విషయం మండల ప్రజలందరికీ అంతర్జాతీయ యోగాడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ సభ్యులు జిపి స్వామి,తిరుపతి గౌడ్,చంద్రశేఖర్, సిద్ధరాంరెడ్డి చీకోటి వెంకటేశం నాయిని వెంకటేశం భూపతి వినయ్ గౌడ్,నరేష్ మహంకాళి పంజా శ్రీనివాస్ నగేష్ సుధాకర్, శివకుమార్ రమేష్,శ్రీనివాస్ గౌడ్,చంద్రకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చెయ్యండి






**ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండ శ్రీనివాస్**

**మందమర్రి,జూన్21(సూర్యరేఖ)** కళ్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించబోయే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...సింగరేణి సంస్థ ఆవిర్భవించి దేశానికి వెలుగులు పంచుతూ ఉద్యోగుల కుటుంబాలు ఉన్నత శిఖరాగ్రానికి చేరడానికి విద్యా అవసరమని భావించిన అప్పటి సీఎండి బి.ఎన్.రామన్ ఆలోచనల నుండి మొట్టమొదటిగా ప్రారంభించుకున్న మందమర్రి కళ్యాణిఖని ఏరియాలోని సింగరేణి ఉన్నత (ఎయిడెడ్) పాఠశాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ఉత్సవాలకు సిద్ధమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఎన్ రామన్ ఆలోచనలతో పుట్టుకొచ్చిన విద్యా బోధన విధానం మధ్యలో తగ్గినప్పటికీ ప్రస్తుత చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ నేతృత్వంలో కార్పోరేట్ విద్యాసంస్థలు అందించలేని అప్గ్రేడ్ కోర్సులను అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. విద్య వల్లనే నేడు ఈ స్థాయికి ఎదిగానని గ్రహించి, మారుమూల ప్రాంతాల వారికి విద్యను అందించాలనే లక్ష్యంతో సీ అండ్ ఎండి బలరాం ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాముఖ్యతనిస్తూ వారు ఆర్థికంగా, వ్యాపార రంగంలో, విద్యారంగంలో పట్టు సాధించే విధంగా వివిధ కోర్సులను ప్రవేశపెడుతున్నారన్నారు. రియల్ ఉమెన్ ఎంపవర్మెంట్ నినాదంతో విద్యారంగంలో మహిళలను చైతన్య పరుస్తున్నారని చెప్పారు. మారుమూల ప్రాంత ప్రజలకు కూడా నామ మాత్రపు ఖర్చులతో విలువైన విద్యను అందించాలని సింగరేణి సంకల్పిస్తుందని ప్రస్తావించారు. సీబీఎస్సీ విద్యను సింగరేణి పాఠశాలలో లాంచనంగా ప్రారంభించి అన్ని పాఠశాలలకు విస్తరించే యోచనలో యాజమాన్యం ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచాన్ని శాసించే దిశగా ఏఐ టెక్నాలజీ వృద్ధి చెందుతున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలల్లో తీసుకువచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఉద్ఘాటించారు. మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన బోధనలు అందిస్తున్న ఉపాధ్యాయుల అసౌకర్యాలను గుర్తించి వారికి తగు న్యాయం జరిగే విధంగా సీఎండీ దృష్టికి తీసుకువెళ్లినట్టు వెల్లడించారు. వారికి సింగరేణి సంస్థ అందిస్తున్న సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ ఇంటర్ డిగ్రీ పీజీ మహిళా కళాశాలలోని విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని కొనియాడారు. పట్టభద్రులు అర్హులైన అభ్యర్థులను ఉపాధ్యాయులుగా ఎంచుకొని బోధనలు సాగిస్తున్న సింగరేణి పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ డిజిటల్ ల్యాబ్‌లతో పాటు స్వచ్ఛమైన మినరల్ వాటర్‌ప్లాంట్ సౌకర్యం, ఉచిత భోజనం ఉచిత యూనిఫాం, ఉచిత పుస్తకాలు అందిస్తూ పచ్చని చెట్లు, వెలుతురు ప్రసరించే తరగతి గదులు విశాలమైన పది ఎకరాల స్థలంలో ప్రకృతి ఒడిలో విద్య బోధన అందించే పాఠశాలలు కేవలం సింగరేణికి మాత్రమే సొంతమని గర్వంగా చెప్పారు. దేవాలయాన్ని ఎంత పవిత్రంగా చూసుకుంటామో పాఠాశాలను కూడ అంతే పవిత్రంగా చూడాలని అన్నారు. పాఠశాలలో 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించినందుకు గాను ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కోనాపూర్ లో ఇంద్రమ్మ ఇంటి నిర్మాణాలు ప్రారంభం





**రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ప్రజల అదృష్టం..**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు మామిడి సిద్ధిరాములు**

**రామాయంపేట,జూన్ 21(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం ప్రజల అదృష్టమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మామిడి సిద్ధిరాములు అన్నారు. శనివారం కోనాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లు లేని నిరుపేదలకు గొప్ప వరం అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సొంతింటి కల సహకారమైనందుకు ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్ యూత్ అధ్యక్షులు మామిడి సతీష్, ప్రధాన కార్యదర్శి కరికిరాజు సభ్యులు చాకలి భీమయ్య,గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కార్వాన్ జీహెచ్ఎంసీ పార్కులో ఘనంగా యోగా దినోత్సవం..




**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 21(సూర్యరేఖ)** భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో కార్వాన్ లోని జీహెచ్ఎంసీ పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ పాల్గొన్నారు. నిర్వాహకులు దేవర శ్రీనివాస్ ను శాలువాతో అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ యోగాను ప్రాచుర్యం పొందేలా చేయడానికి భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మీరు చేసిన కృషి విలువ కట్టలేనిదన్నారు. ప్రతి మనిషి జీవితంలో యోగను దినచర్యగా ఎంచుకోవాలని తద్వారా శరీరానికి ఆరోగ్యం,మనసుకు ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**ఉప్పల్,జూన్21(సూర్య రేఖ):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ నగర్ కమిటీ హాల్‌లో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్,రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావులు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమానికి యోగా గురువు బొడ్డు రవీందర్ నేతృత్వం వహించగా, స్థానిక బీజేపీ నాయకులు బాలకృష్ణ గౌడ్,నరసింహ సురేష్, జగదీష్,సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో గంజాయి పట్టివేత



**బెల్లంపల్లి,జూన్21(సూర్య రేఖ)** గంజాయి తరలిస్తున్న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు రూరల్ సీఐ,అఫ్జలుదీన్ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం..నమ్మదగిన సమాచారం మేరకు కాల్టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపైన ముజ్జు అనే వ్యక్తి తనిఖీ చేయగా అతని వద్ద రూ.26,950 విలువ గల 1కిలో 78 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. 2టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించి పంచనామా నిర్వహించి,కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగిందని తెలిపారు. సమాజంలో ఎవరైనా గంజాయి అమ్మిన తాగిన పోలీసు వారికి వెంటనే తెలియజేయాలని,చెడు మార్గంలో ఎవరు నడిచిన జీవితాలు నాశనం అవుతాయని,అందుకే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా గంజాయి అమ్ముతున్న వ్యక్తులు కనబడితే పోలీసువారికి సహకరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్సై మహేందర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం ఆనందం

**బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు**



**కామారెడ్డి,జూన్21(సూర్యరేఖ)** యోగ అనేది శారీరక వ్యాయామమే కాదు ఒక జీవన విధానమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్య సమాజం ఏర్పాటు చేసిన యోగ శిబిరానికి ముఖ్యఅతిథిగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..యోగా వల్ల కలిగే శారీరక,మానసిక ఆత్మాధిక ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆచరించాలని అన్నారు. యోగాను నిత్యం సాధనం చేయడం ద్వారా మనిషిలో ఒత్తిడి ఆందోళనను తగ్గించి మానసికంగా ప్రశాంతంగా ఉంచుతుందని ఆయన తెలిపారు.

# మృతిని కుటుంబా ఆర్థిక సహాయం అందజేత





**మానవత్వం చాటుకున్న సంఘ సేవకుడు పుట్టి సందీప్..**

**రామయంపేట,జూన్21(సూర్యరేఖ)** రామాయంపేటలో ఆరో వార్డుకు చెందిన గాయంతి మల్లేశం (42) సం.గత రెండు రోజుల క్రితం విద్యుత్ ఘాతంతో గాయాల పాలైన హైదరాబాదులోని హాస్పిటల్లో చికిత్స పొందుతూ గత రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సంఘ సేవకుడు పుట్టి సందీప్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. పేదరికంలో ఉన్నటువంటి ఆ కుటుంబానికి రూ.5 వేలు,ఒక నెలకు సరిపడా సామాను అలాగే 50 కిలోల బియ్యాన్ని సహాయాన్ని అందించడం జరిగింది. మరణించిన గాయంతి మల్లేశంకి ఒక కూతురు, ఇద్దరు కుమారులు అందులో ఒక కుమారునికి పోలియో వల్ల హ్యాండీక్యాప్ ఉండడం జరిగింది. వికలాంగుల పెన్షన్ దరఖాస్తు కోసము స్థానిక ప్రభుత్వాధికారులతో అలాగే కాంగ్రెస్ నాయకులతో చర్చించి ఏదో విధంగా సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.సందీప్ వెంట యువకులు గాయంతి శ్రీకాంత్,చెక్కినాల వంశీ,మన్నె సాకేత్ తదితరులు పాల్గొనడం జరిగింది.అలాగే కూతురికి పాత్యాంశ పుష్పకాలను ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# మందిర విద్యాలయంలో యోగా దినోత్సవం వేడుకలు







**రామయంపేట,జూన్ 21(సూర్యరేఖ)** స్థానిక మంజీరా విద్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా గురువు ప్రవీణ్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..యోగ ప్రాముఖ్యతను వాసవీ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.యోగాతో పొందే శారీరక, మానసిక,ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యం."యోగం" అనే పదం సంస్కృత మూలం"యుజ్"నుండి వచ్చింది,దీని అర్థం "చేరడం, "కలయిక", లేదా" ఏకం చేయడం". మనస్సు - శరీరం,లేదా ఆలోచనలు - మానవులు - ప్రకృతి మధ్య సామరస్యాన్ని యోగా ప్రతిబింబిస్తుంది. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు. శ్వాస వ్యాయామాలు కూడా ఉంటాయి. ఇది ఒత్తిడి, ఆందోళన,నిరాశను తగ్గించడానికి సహాయపడుతాయి.విద్యార్థులకు యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి,వాసవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,సుధాకర్ శ్రీనివాస్ మౌనిక,శ్రీశైలం అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగ తోనే సాధ్యం







## విభాగ అధిపతులు డాక్టర్ నవీన్, డాక్టర్ కల్లూరి సతీష్ కుమార్

**శివంపేట్,జూన్ 21(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని కొత్తపేట శివారులోని గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో ఇంటర్నేషనల్ యోగడే సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు యోగా నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖ యోగ మాస్టర్ డాక్టర్ కల్లూరు సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ సంపాదనపైన దృష్టి పెట్టి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని,కల్తీ ఆహారం రాజ్యమేలుతున్న ఈ ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ వీలు చేసుకుని యోగ పైన శ్రద్ధ వహిస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని మన పెద్దలు చెప్పినట్టు"ఆరోగ్యమే మహాభాగ్యం "అన్న సామెతను సంపూర్ణ అర్థం యోగతోనే లభ్యం అవుతుందని,ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.వివిధ ఆసనాలను విద్యార్థులకు తెలుపుతూ విద్యార్థులతో యోగాన్ని చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం..



**రామంతపూర్,జూన్21(సూర్యరేఖ)** టెక్స్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ షేక్, జన్మదినం సందర్భంగా రామంతపూర్ లోని వృద్ధులకు,పెదవారికి అన్నదానం చేశారు.కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్నదానం మహాదానం ప్రతి ఒక్కరూ ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని,ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.జన్మదినాలను సేవా మార్గంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.టెక్స్ అకాడమీ అఫిసు సిబ్బంది అందరూ అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నయీం,భాస్కర్, ప్రతాప్,కీర్తన,టెక్స్ అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో యోగా కార్యక్రమం



**బెల్లంపల్లి,జూన్21(సూర్య రేఖ)** బెల్లంపల్లి మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మునిసిపల్ ఆఫీషియస్ వద్ద నిర్వహించిన పొడి వ్యర్థాలు,తడి వ్యర్థాల అవగాహన కార్యక్రమం,యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.యోగతో మానవునికి ఎంతో మేలు జరుగుతుందని,ప్రతి ఒక్కరు జీవితంలో యోగా ఒక భాగమని ప్రతిరోజు యోగా చేస్తూ తమ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజమే జీవితం అనుకున్న మహోన్నతుడు మునీర్

**చిరస్మరణీయుడు మునీర్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళి**

**మునీర్ అంటే మందమర్రి మందమర్రి అంటే మునీర్**



**మందమర్రి,జూన్21(సూర్య రేఖ)**జర్నలిజమే జీవితం అనుకుని ప్రజల పక్షాన నిలిచి,తన కలంతో పోరాటం సాగించి చిరస్మరణీయుడిగా నిలిచిన మునీర్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. శనివారం మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మునీర్ స్మరణ సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ.."మునీర్ అంటే మందమర్రి మందమర్రి అంటే మునీర్ అని,ఆయన నా తొలి గురువు అని,ప్రజల కోసం రాయాలంటే భయపడొద్దని ఆయన నేర్పించారని తెలిపారు.అధికారుల ముందు తలవంచని కలం ఆయనదని,మునీర్ చూపిన మార్గదర్శకమే నాకు జీవిత పాఠం అని భావోద్వేగంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు హెచ్ రవీందర్,పరంధాం,గజ్జల చందర్,బొడ్డు మల్లేష్,ఎండి నజీర్,రహమత్ ఖాన్‌లు మాట్లాడుతూ..మునీర్ మందమర్రి ప్రెస్ క్లబ్ స్థాపనలో ముఖ్యమైన పాత్ర పోషించారని ఆయన లేకపోతే ఈ స్థాయిలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి సాధించేది కాదని వారు స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో మునీర్ రాసిన వార్తలు చైతన్యం కలిగించడంతో పాటు ప్రజల మన్ననలు పొందాయని తెలిపారు.ప్రజల కోసం ఎలాంటి ఒత్తిడి వచ్చినా ఆయన వెనక్కి తగ్గలేదని,ఆయన కలం ప్రజాస్వామ్యానికి రక్షణ కవచంగా నిలిచిందని వారు కొనియాడారు.మునీర్ ఎప్పుడూ కూడ మృదువుగా మాట్లాడేవారు అని న్యాయం కోసం గళమెత్తడంలో ఎప్పుడూ రాజీపడలేదని అన్నారు.ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని మాకు మునీర్ నేర్పారని,ఆయన సేవలు ప్రతి జర్నలిస్టుకు మార్గదర్శకమని,నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేయాలంటే మునీర్ చూపిన దారిలో నడవాలని వారు భావోద్వేగంగా అన్నారు.మునీర్ జీవితం ప్రజల కోసం సాగిన సత్యపోరాటంగా నిలిచిందని,ఆయన కలం సత్యానికి,ప్రజాస్వామ్యానికి అండగా నిలిచిందని,మునీర్ జీవిత మార్గం ప్రతి జర్నలిస్టుకు స్ఫూర్తిగా ఉండాలని అందరూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రోషన్ కుటుంబాన్ని పరామర్శించిన వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వారి కుమార్తె త్రిష



**అందోల్,జూన్21(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి రోషన్ కుటుంబానికి అండగా ఉంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,వారి కూతురు త్రిష దామోదరలు అన్నారు.శుక్రవారం రోషన్ కుటుంబాన్ని వారు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అబ్దుల్ రహిమాన్ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని అన్నారు.ఏదైన సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం రోషన్ మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ ధరణి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

# ధ్యానంతో చదువుపై ధ్యాస సాధ్యమే..





**రామంతపూర్,జూన్21(సూర్యరేఖ)** ధ్యానంతో చదువుపై ధ్యాస సాధ్యమే అని పాఠశాల ప్రిన్సిపాల్ జయప్రతాప్ అన్నారు.రామంతపూర్ ఆవే మరియా పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వివిధ రకాలైన యోగాసనాలను విద్యార్థులు నేర్చుకున్నారు.యోగా నిపుణులైన బి.రవికాంత్, మంజరి ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు సూర్య నమస్కారాలు,ప్రాణాయామం,భుజంగాసనం వంటి యోగాసనాలను చూపించడమే కాకుండా వాటి ప్రయోజనాలను వివరిస్తూ సమూహ ప్రదర్శన ఇచ్చారు.విద్యార్థిగా చదువు, పోటీ,అంచనాలు అన్ని కలిసి వచ్చినప్పుడు వారి ఆరోగ్యాన్ని,మనసుని సంరక్షించుకోవడం చాలా ముఖ్యం.ఈ ప్రయాణంలో యోగ ఒక మంచి మిత్రునిలా వారికి తోడు ఉంటూ ఒత్తిడిని తగ్గిస్తుంది.ఏకాగ్రతను పెంచుతుంది.వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తుంది.ప్రస్తుత కాలములో విద్యార్థులు యోగా ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాదిని వేసుకోవచ్చు.రోజుకు కొద్దిసేపు యోగా చేస్తే మిగిలిన సమయం అంత మనం మన "లక్ష్యాన్ని" చేరుకోవడానికి ధ్యానం ద్వారా "లక్ష్యం" పై ధ్యాస పెంచుకోవడానికి సులభం అవుతుంది.యోగా చేయడం అంటే జీవితం మీద పూర్తి నియంత్రణ కలిగి ఉండడమే కాకుండా భావోద్రేగాలను కూడా నియంత్రించుకోగలరు.ప్రతిరోజు కాస్త సమయం యోగా కోసం కేటాయిస్తే..జీవితం మరింత ఆరోగ్యంగా ప్రశాంతంగా,ఉల్లాసంగా మారుతుంది. ఈ విషయాలన్ని దృష్టిలో ఉంచుకొని ఆవే మరియా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయప్రతాప్ విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని సువిశాల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు.. విద్యార్థులు కూడా చాలా ఆసక్తితో కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం





**యోగ మన సంస్కృతిలో భాగం..**
**ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి..**
**అంతర్జాతీయ యోగ దినోత్సవంలో రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్21(సూర్యరేఖ)** యోగ ఆసనాలు మన సంస్కృతిలో భాగమని రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి జిహెచ్ఎంసి ప్లేగ్రౌండ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.అనుభవజ్ఞులైన యోగా గురువుల మార్గదర్శకత్వంలో వేలాది మంది యోగాసనాలను ప్రదర్శించారు. ఉట్కటాసనం తాడాసనం అర్ధచక్రాసనం త్రికోణాసనం వజ్రాసనం భద్రాసనం ప్రాణాయామం వంటి ఆసనాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ యోగాను భారత్ నుంచి ప్రపంచానికి బహుమతిగా అందించారని గుర్తు చేశారు.నేడు ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు యోగాను ఆచరిస్తున్నాయని ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు,వ్యక్తి అభివృద్ధికి,ఐక్యతకు యోగాను సోపానంగా ఆమోదించాయని,ఇది ప్రతి భారతీయుడికి గర్వకార ణం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు యోగాను ప్రతి ఒక్కరం ఆచరిద్దామని అన్నారు.యోగా పురాతన ఆధ్యాత్మిక అభ్యాసం అన్నారు.యోగా చేయడం ద్వారా మనస్సు శరీరాన్ని ఏకదాటిపై తీసుకు రావచ్చున్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి రోజు యోగా ధ్యానం చేయడం ద్వారా ఆందోళన,ఒత్తిడి తగ్గి శరీరంలో నూతన ఉత్తేజం ఏర్పడుతుందన్నారు. అదే విధంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ గురువులను ఘనంగా సన్మానించారు.యోగ మన నిత్య జీవితంలో ఒక భాగం అని అన్నారు.ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని అన్నారు. ఆరోగ్య సంరక్షణకు యోగా అవసరమని ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,యోగ గురువులు బిందింగి విమలమ్మ, మర్రి విజయ్ కుమార్,మర్రి ఉమారాణి,పీవీ పద్మ లక్ష్మీ అరువ రాజు,డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్,మాజీ డివిజన్ ప్రెసిడెంట్ ఆడికే జనార్ధన్,డివిజన్ సీనియర్ నాయకులు రావుల భాస్కర్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,మురళీధర్ రెడ్డి,సంతుగౌడ్,ఆడికే మహేందర్



తలారి చిన్న,మన్మోహన్ రెడ్డి,వినయ్ రెడ్డి రమేష్ రెడ్డి,జగన్,రమణ,బొమ్మరాజు సురేందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి శశిధర్ రెడ్డి,నరసింహ,పుస్తకాల నందు శంకర్,రఘు,రవి,వల్లూరు శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,కిరణ్ కురుమూర్తి లక్ష్మి జయంతి కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారంకై ఉద్యమిద్దాం...

**ఏఐఎస్ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ అల్లి సాగర్**



**బెల్లంపల్లి, జూన్ 21 (సూర్య రేఖ)** ఆల్ ఇండియా స్టూడెంట్స్,అసోసియేషన్( ఐసా) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక బెల్లంపల్లి పట్టణంలోని ఏఐఎస్ఏ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అల్లి సాగర్ మాట్లాడుతూ..విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి వారం రోజులు కావస్తున్న తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,బట్టలు పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోయారన్నారు. పాఠశాలల్లో కళాశాలలో మరుగుదొడ్లు టాయిలెట్లు,మంచినీటి వసతి,ఫ్యాన్లు,ట్యూబ్ లు,ఫర్నిచర్ సదుపాయాలు కల్పించలేకపోయారన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో నర్సరీ,ఎల్కేజీ యూకేజీ విద్యా ప్రారంభిస్తున్నాం అని ప్రకటించిన ముఖ్యమంత్రి మాటలు కేవలం నీటి మీది రాతలు గానే మిగిలాయి తప్ప ఆచరణకు నోచుకోలేకపోతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి మెరుగైన విద్యను అందించవలసిన పాలకులు ప్రభుత్వ విద్యను నీరు గార్చుతున్నారన్నారు.ఒకవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చుతూ,మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నారు తెలిపారు.ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో,కళాశాలల్లో ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారమయం చేసి,వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు,ప్రభుత్వం పట్టించుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో,కళాశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా,అర్హత కలిగిన ఉపాధ్యాయులు,లెక్చరర్లు లేకపోయినా కనీసం వారి విద్యా అర్హతలు కూడా విద్యాధికారులు తెలుసుకోకుండా ప్రైవేట్ విద్యా వ్యాపారానికి రెడ్ కార్పెట్ వేసి సహకరిస్తున్నారన్నారు.రాష్ట్రంలో విద్య అంగడి సరుకుగా మారిందన్నారు.సేవా దృక్పథంతో ఉండవలసిన విద్య నేడు వ్యాపార దృక్పథంతో కొనసాగుతుందన్నారు.కామన్ ఫీజు విధానానికై పోరాడుదాం,కామన్ విద్యావిధానానికై ఉద్యమిద్దాం,గుర్తింపు లేనటువంటి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలి,విద్యారంగా సమస్యల పరిష్కారం కై రాష్ట్రవ్యాప్త విద్యార్థి పోరుబాట పడదామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాజు అన్నమయ్య ప్రశాంత్,క్రాంతి,శేఖర్,ఆదిత్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోకిలా గ్రామ కో ఆప్షన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వెంకటరెడ్డి,మహిపాల్ రెడ్డి,యాదయ్య,వెంకటయ్య



**శంకర్పల్లి,జూన్21(సూర్య రేఖ)**శంకరపల్లి మండల పరిధి మోకిలా గ్రామంలో కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ భాషను పూలతో సన్మానించి శాలువా తో ఘనంగా వెంకట్ రెడ్డి,మహిపాల్ రెడ్డిలు సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరినారు.ప్రజలకు వెన్నంటి ఉంటూ,ప్రజల కోరిక మేరకు నడుచుకుం టూ,ప్రజాసేవ తన ధ్యేయమంటూ ముందుకు వెళుతున్న ప్రజా నాయకు డు మోకిలా గ్రామంలో ప్రజల యొక్క ఆశీస్సులు మా యొక్క లీడర్ కు ఎల్లవేళలా ఉంటాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నరసింహ చారి రత్నాకర్,మోహన్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,శీను తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు

**హాజరైన సీఐ,వైద్యాధికారులు**



**రామాయంపేట,జూన్21(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదట స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వేడుకల్లో ఆయుష్ యోగ శిక్షకులు మద్దెల భరత్ యోగాసనాలపై అవగాహన కల్పించారు.సిఐ వెంకట్ రాజా గౌడ్ మాట్లాడుతూ..పతంజలి మహర్షి ప్రపంచానికి యోగాను పరిచయం చేశారన్నారు.ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ఆసనాలు వేయడం ద్వారా మనిషి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.అనంతరం స్థానిక బాలికల గురుకులంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ధ్యానం,యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.తదనంతరం మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన యోగ డే ఉత్సవాల్లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లింబాద్రి,మండల వైద్యాధికారిణి హరిప్రియ,ఎంఈఓ శ్రీనివాస్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజశేఖర్ రెడ్డి,లయన్స్ అధ్యక్షులు దేమే యాదగిరి,విజన్ సంస్థ ఈడీ వంగరి కైలాస్,బిజెపి నాయకులు శంకర్ గౌడ్,లక్ష్మణ్ యాదవ్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు రామ్ రెడ్డి,పుట్టి శ్రీనివాస్,సుంకోజు దామోదర్,పి.రాములు,సభ్యులు మధునాల స్వామిగౌడ్,నవాత్ నవీన్, శంకర్,రాజశేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు. కార్యక్రమాల అనంతరం యోగ గురువు మద్దెల భరత్ ను నిర్వాహకులు శాలువ, మెమెంటోలతో సన్మానించారు.

## చిలుకా నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం



**ఉప్పల్,జూన్21(సూర్య రేఖ):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో యోగా కార్యకమం నిర్వహించారు.యోగా మాష్టారు రాంబాబు చౌదరి పాల్గొని విద్యార్థులకు యోగా చేప్పించారు.యోగా విశిష్టతను విధ్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి,రాంబాబు చౌదరి తెలియచేశారు.ప్రపంచాన్నికి యోగా వరం లాంటిదిని,అది అందించిన భారతదేశం మనందరీకి గర్వకారణమని,మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాముఖ్యతను పరిచయం చేసి భారతదేశ కీర్తిని,ఖ్యాతిని విశ్వంలో చాటారని అన్నారు.ప్రతి నిత్యం యోగా చేస్తే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని నిత్య యోగా సాధన ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందిని విధ్యార్ధులకు క్రమశిక్షణ,జ్ఞాపకశక్తి,ఏకాగ్రత పెరుగుతుందిని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి మరువలేనిది

**జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం..**
**జయశంకర్ సార్ ఆదర్శనీయుడు..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,జూన్21(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తి మరువలేనిదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు.శనివారం ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్కు నివాళ్ళు అర్పించారు. డివిజన్ నాయకులు, తెలంగాణ సిద్ధాంతకర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని,ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా ఊపిరిగా ఆయన ముందుకెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అన్నారు.తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ అని ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు,భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచ లంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ,రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయ్యారని ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నోముల రాము యాదవ్ యూత్ అధ్యక్షులు అక్కేం రఘు యాదవ్,ఎడ్లకాడి సూర్యం,సోమ శ్రీనివాస్ గుప్తా,బండ రాజేష్ యాదవ్ మైసి రెడ్డి,జి రాజు భాస్కర్ ప్రవీణ్ సరికొండ దుర్గేష్,భూదేవి అరుణ రెడ్డి చిరంజీవి చికెన్ రాజు,సునీల్, అశోక్ కుమార్ కార్తీక్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు తమ జీవనశైలిలో యోగా అలవర్చుకోవాలి





**ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**
**జిఎం జి.దేవేందర్**

**మందమర్రి,జూన్21(సూర్య రేఖ)** ఆరోగ్యకరమైన,సంతోషకరమైన జీవన శైలిని గడపడానికి ఒక శక్తివంతమైన,అమూల్యమైన సాధనం యోగా మాత్రమేనని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ పేర్కొన్నారు.11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్మెంట్లలో జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిస్పెన్సరీ సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శనివారం జిఎం కార్యాలయంలో యోగా ఆసనాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ. యోగా శరీరం,మనస్సు,ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని అన్నారు.నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను భాగం చేసుకోవాలని ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడంలో ఎంతో తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ సాధన చేయాలని,తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ పెరగడంతో పాటు ఇన్ఫెక్షన్స్ కూడా రాకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఆనందానికి దూరమై అనారోగ్యానికి చేరువవుతున్నారని అన్నారు.ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సింగరేణి సంస్థ మూడుపువ్వులు ఆరుకాయలుగా ఉత్పత్తి ఉత్పాదకత,రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జిఎం విజయ ప్రసాద్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ,ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్ సీనియర్ పిఓ శంకర్ అధికారులు ఉద్యోగులు యోగ మాస్టర్ ముల్కల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో.....**

లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ స్వరూప రాణి-దేవేందర్ అధ్యక్షతన 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఇల్లందు క్లబ్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు తమ దిన చర్యలో ఒక గంట సమయాన్ని కేటాయించి యోగాను చేసినట్లయితే మీ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు,యోగ మాస్టర్లు పాల్గొన్నారు.

## యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి..

**యోగాతో ప్రశాంతత..**
**జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,జూన్ 21(సూర్యరేఖ)** ప్రతిఒక్కరు యోగాను దినచర్యలో భాగంగా చేసుకుంటే తప్పకుండా మానసిక ఉల్లాసాన్ని పొందగలుగుతారని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ అన్నారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని పురస్కరించుకొని ఉప్పర్ పల్లిలోని బాల్ బ్యాడ్మింటన్ కోర్టులో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా శిక్షకులు సూర్య నమస్కారాలు,ప్రాణాయామం,వృక్షాసనం వంటి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన బహుమతి అని ఆయన అన్నారు.ప్రతి రోజు యోగాసానాలు చేస్తూ ప్రాణాయామము కూడా అలవాటు చేసుంటే ఆరోగ్యాంగా ఉంటూ బీపీ, షుగర్, ఇతర వ్యాధులు నివారించా వచ్చునన్నారు.మన జీవితంలో ఒక భాగంగా యోగా ఉండాలని ఆయన సూచించారు. శారీరిక మానసిక ఆధ్యాత్మిక సమతుల్యతకు దోహదపడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. యోగా అనేది శరీర దృఢత్వానికి మనసు ప్రశాంతతకు చాలా ఉపయోగకరమైన దాని సూచించారు.యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు.ప్రతి రోజూ యోగా చేయడం వల్ల ఎంతో ఆరోగ్యంగా జీవించగలుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి,మేకల వనిత రెడ్డి, సత్యనారాయణ ముదిరాజ్,బాబురావు హరికిషన్ జీ,రాకేష్ గౌడ్,కోరని క్రాంతి,శ్రీకాంత్ రెడ్డి బాలకృష్ణ, మల్లేశ్వరి వెంకటేష్ మల్లేష్ చారి,సురేందర్,శ్రీనివాస్ రెడ్డి,పద్మావతి,రాకేష్ గౌడ్, స్వప్న రెడ్డి, రమాకాంత్,ఇంద్రారెడ్డి,సరిత రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి సారించండి

**మంత్రి వివేక్ ను కోరిన క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు**



**రామకృష్ణాపూర్,జూన్21(సూర్య రేఖ)** ఇటీవల రాష్ట్ర కార్మిక మైనింగ్ ఉపాధి కల్పన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి సభ్యులు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ప్రజాప్రతినిధులకు,వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో భాగస్వాములు అవుతున్నామని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. అలాగే పాత్రికేయుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరంద స్వామి,ప్రధాన కార్యదర్శి ఈదునూరి సారంగరావు,కోశాధికారి బండ అమర్నాథ్ రెడ్డి,ముఖ్య సలహాదారులు కలువల శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు పిలుమాళ్ళ గట్టయ్య,ఉపాధ్యక్షులు కొండ శ్రీనివాస్,నాంపల్లి గట్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారపు గౌతమ్ కుమార్,ప్రచార కార్యదర్శి అరెల్లి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలం

**మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్**
**ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ సభ్యులు ప్రతిమ ఆధ్వర్యంలో**
**అంతర్జాతీయ యోగా దినోత్సవం**



**మెదక్,జూన్21(సూర్య రేఖ):-** ఆర్ట్ అఫ్ లివింగ్ ఫౌండేషన్ సభ్యులు ప్రతిమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ధిస్తూ,మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధికారులు,సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు.నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని,ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు.యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని,ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని,యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు.అధికారులు,సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా ఎక్కడైనా,ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అని అన్నారు.యోగా ద్వారా మెరుగైన జీవనం,అద్భుతమైన శారీరక,మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం,ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్,ఎఆర్ డియస్పి రంగా నాయక్,ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్,ఆర్ఐలు రామ కృష్ణ,శైలందర్, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు

**మండల విద్యాధికారి ఎల్లయ్య**



**కామారెడ్డి,జూన్21సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రం లోప్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్య అధికారి ఎల్లయ్యా మాట్లాడుతూ..కామారెడ్డి జిల్లాలోప్రైవేటు పాఠశాలలకుదిటుక ప్రభుత్వపాఠశాల లు ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్పందన,హనుమాన్ మందిర్ హై స్కూల్ కు చెందిన గణేష్ అత్యధిక మార్కులు సాధించినందుకు వీరికి శాలువాలు కప్పి మెమొంటోళ్లు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ షూ కంపెనీ ఏరియా మేనేజర్ అంబాజీ,మేనేజర్ సతీష్, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి,సంజయ్ కుమార్,విజన్ కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ సిబ్బంది అనిల్ కుమార్,హర్షవర్ధన్,నరసింహులు పాల్గొన్నారు.



# ఆసక్తిరంగా "స:కుటుంబానాం" టీజర్


ఈ మధ్యకాలంలో కంటెంట్ ఉన్న సినిమాలు ఏ రేంజ్ లో ప్రేక్షకులని ఆకట్టుకుంటున్నాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కూడా అలాంటి కోవలోకే వెళ్తుంది అని చెప్పచ్చు. ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీనీ హేట్ చేస్తూ కనిపించిన ఈ టీజర్ తో కథ తాలూకు కొత్తదనం చెప్పకనే చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా.. ప్రేక్షకులని అలరించబోతున్నారు. ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్ లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం గారి హాస్యం చిత్రంలో బాగా పండుతుందని అనిపిస్తుంది. మేఘా ఆకాష్ మంచి క్యారెక్టర్ ప్లే చేసినట్లు అర్థమవుతుంది. రామ్ కిరణ్ ఈ చిత్రం ద్వారా ఇండస్ట్రీలో ఒక మార్క్ సృష్టిస్తారు నడిపించేలా తన ప్రెసెన్స్ %ఉ% పర్ఫార్మెన్స్ కనిపిస్తుంది. కుటుంబం విషయాలలో హీరో ఉద్దేశం అందరిలా సహజంగా ప్రేమగా కాకుండా కాస్త కొత్తగా ఉంటుందని ఈ చిత్ర టీజర్ అనిపిస్తుంది. టీజర్ లోని సంగీతం చాలా బాగుంది.

# నా కూతురి జోలికి వస్తే అస్సలు ఊరుకోను..

## కారుతో తొక్కించేస్తానంటూ కాజోల్ వార్నింగ్

అలనాటి అందాల ముద్దుగుమ్మ కాజోల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎన్నో సినిమాలలో, కమర్షియల్ యాడ్స్ లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ఈమెకు బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఈ మధ్య కాజోల్ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. ప్రపంచంలోనే అత్యంత విస్తీర్ణం కలిగిన ఫిల్మ్ స్టూడియోగా గిన్నిస్ బుక్ అవార్డును అందుకున్న రామోజీ ఫిల్మ్ స్టూడియో లో తనకు నెగిటివ్ వైబ్స్ వచ్చాయని, అక్కడ దెయ్యాలు ఉన్నాయన్నట్లు రీసెంట్ గా చెప్పుకొచ్చింది. కొన్ని ప్రదేశాలు చాలా భయపెడతాయి, వెంటనే ఆ ప్రదేశం నుంచి బయటకు వచ్చేసి ఆ తరువాత ఎప్పుడు అక్కడకు వెళ్లాలనిపించదు. అందులో ఒకటి హైదరాబాద్ లో ఉన్న రామోజీ ఫిల్మ్ స్టూడియో అని కాజోల్ కామెంట్ చేసింది. దీనిపై నెట్టింట పలు రకాల కామెంట్స్ చేశారు. ఇక ఇదిలా ఉంటే తన కూతురిని ట్రోల్స్ చేసే వారికి తాజాగా సీరియస్ వార్నింగ్ ఇచ్చింది కాజోల్. నా కూతుర్ని విమర్శించే వాళ్ళు ఎవరూ కూడా నా కారు ముందుకు రావద్దు. ఒకవేళ వచ్చారే అనుకోండి.. నా కారుతో మిమ్మల్ని ఢీ కొట్టి మీ శరీరంపై నుండి నా కారుని పోనిస్తాను. సోషల్ మీడియాలో వెయ్యి మెసేజ్‌లు వస్తే అందులో 999 కామెంట్స్ తను అందంగా ఉంది, అమేజింగ్, ఇలాంటి కామెంట్స్ ఉంటాయి. కాని ఏదో ఒక్క కామెంట్ మాత్రం బ్యాడ్‌గా ఉంటుంది. అలా చెత్త వాగుడు వాగేవారు ఎందుకున్నారో అర్థం కాదు. అయినా నేను మంచి గురించే ఎక్కువగా పట్టించుకుంటాను. చెడుని లెక్క చేయను అని ఘాటు కామెంట్స్ చేసింది. కాగా, కాజోల్ బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ని 1999 లో పెళ్లి చేసుకున్నారు. 2003లో వీరికి కూతురు నైసా జన్మించింది. 2010లో కుమారుడు యుగ్ పుట్టాడు. ప్రస్తుతం తన ఫ్యామిలీకి సమయం కేటాయిస్తూనే అడపాదడపా సినిమాలలో నటిస్తూ అలరిస్తుంది.





# కన్నప్పకు దారి దొరికేసింది

ఇంకో వారం రోజుల్లో విడుదల కాబోతున్న కన్నప్ప మంచు విష్ణుకి చాలా ప్రెస్టీజియస్ మూవీ. ప్రమోషన్ల పరంగా తన శక్తివంచన లేకుండా కష్టపడిన వైనం మీడియాలో కనిపిస్తోంది. దుబాయ్ కెళ్ళి మరీ ఈవెంట్ చేయడం ఎంత కమిట్ మెంట్ ఉందో తేటతెల్లం చేస్తోంది. హైదరాబాద్ లో జరగబోయే ప్రీ రిలీజ్ ఈవెంట్ తో దీన్ని పతాక స్థాయికి తీసుకెళ్లే ప్లాన్ లో ఉన్న విష్ణు దానికి ప్రభాస్ ని గెస్టుగా తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నాడు. ఎంతవరకు సఫలీకృతమవుతాడో వేడుక జరిగే రోజే తెలియనుంది. అయితే ఇప్పుడు టాపిక్ ఇది కాదు. కుబేరకొస్తున్న స్పందన కన్నప్పకు కొత్త ఉత్సహాన్ని ఇచ్చేలా ఉంది. ఎందుకంటే గత కొన్ని వారాలుగా థియేటర్ల దగ్గర వాతావరణం చూసి బయ్యర్లు, నిర్మాతలు టెన్షన్ పడ్డారు. ప్రేక్షకులు సినిమాలు చూసే మూడ్ లో లేరని, ఇప్పట్లో మార్పు వచ్చేలా లేదని ఏవేవో విశ్లేషణలు చేసుకున్నారు. కొందరు ఏకంగా రివ్యూలే దెబ్బ కొడుతున్నాయని స్టేట్ మెంట్ ఇచ్చారు. అవన్నీ తప్పని కుబేర నిరూపించింది. రెగ్యులర్ మాస్ సినిమా కాకపోయినా జనం ఆదరిస్తున్న తీరు కళ్ళముందు కనిపిస్తోంది. ఏపీలోని ప్రధాన కేంద్రాల్లో 75 రూపాయల హైక్ ఇచ్చినా హౌస్ ఫుల్స్ పడటమే దానికి నిదర్శనం. పాజిటివ్ టాక్ వస్తే చాలు జనాలు మధ్యాన్నం షోల నుంచే పెరగడం ప్రారంభమవుతుందని ప్రూవ్ చేసింది. జూన్ 27న కన్నప్పకు కావాల్సింది ఇలాంటి టాకే. ప్రభాస్ ఇమేజ్ ఓపెనింగ్స్ తీసుకొచ్చినా తర్వాత లాంగ్ రన్ లో నిలబెట్టాల్సింది మాత్రం మంచు విష్ణునే. అది తెలిసే తన వంతుగా ఆడియన్స్ లోకి ఎక్కువ తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

# రావిపూడి స్పీడుని పాఠంగా చదవాల్సిందే



మెగా 157ని దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తీరు చూసి ఇండస్ట్రీ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసి మూడో దానికి రంగం సిద్ధం చేస్తున్న ఈ మెట్రో స్పీడ్ డైరెక్టర్ అనుకున్న దానికన్నా చాలా ముందుగా గుమ్మడికాయ కొట్టేలా ఉన్నాడు. ఇటీవలే చిరంజీవి, నయనతార, క్యాథరిన్ త్రెస్సా, బుల్లిరాజు తదితరుల మీద కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసిన రావిపూడి అసలైన భాగం కోసం రంగం సిద్ధం చేస్తున్నాడు. చిరు, వెంకటేష్ కాంబోలో వచ్చే సీన్లు, ఎపిసోడ్లకు వచ్చే నెల నుంచి శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిసింది. డేట్లు ఫైనలయ్యాయి కానీ బయటికి రాలేదు. అతను తీసేవి కామెడీ కమర్షియల్ ఎంటర్ టైనర్లే కావొచ్చు. కానీ క్వాలిటీ తగ్గకుండా, వేగం మిస్ కాకుండా మైంటైన్ చేస్తున్న స్థిరత్వం ఖచ్చితంగా ఒక పాఠం లాంటిది. ప్యాన్ ఇండియా ట్రాప్ లో పడి సంవత్సరాల తరబడి విలువైన కాలాన్ని వృథా చేస్తున్న కొత్త దర్శకులు తన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. 2023లో ఒక చిన్న సినిమాతో తొంభై కోట్ల గ్రాసర్ ఖాతాలో వేసుకున్న డెబ్యూ డైరెక్టర్ ఇప్పటిదాకా ఇంకో మూవీ మొదలుపెట్టలేదు. హిందీ రీమేక్ అంటూ టైం వేస్ట్ చేసుకున్నాడు. అంతకు ముందు కరోనా టైంలో జాతీయ అవార్డు సాధించిన కల్ట్ మూవీ తీసిన ఇంకో కుర్ర దర్శకుడు పద్దెనిమిది నెలల తర్వాత మెగా ఫోన్ పట్టుకున్నాడు. ఇంత గ్యాప్ లో చాలా సినిమాల్లో నటుడిగా కనిపించాడు తప్ప డైరెక్టర్ గా ఎలాంటి దూకుడు చూపించలేదు. మొన్నటి ఏడాది ఎమోషనల్ మూవీతో సూపర్ హిట్ కొట్టిన మరో సెన్సిటివ్ దర్శకుడు వేరే టయర్ 1 స్టార్ కోసం రెండేళ్లు ఎదురు చూసి తిరిగి తన డెబ్యూ హీరో దగ్గరికే చేరుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్టుకు అంతం ఉండదు. అందుకే అనిల్ రావిపూడి టాలీవుడ్ లీగ్ లో చాలా స్పెషల్ గా నిలుస్తున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,